క్లుప్తంగా

పాలకొల్లుకు నూతన సీఐలు





కోలా రజనీ కుమార్ గుత్తుల శ్రీనివాస్

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు పట్టణ సీఐగా కోలా రజనీకుమార్ నియమితులైనట్లు ఎస్పీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ప్రస్తుతం పట్టణ సీఐగా పని చేస్తున్న కె.మంగాదేవి తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు. సీఐ రజనీకుమార్ ప్రస్తుతం రాజమండ్రి సీసీఎస్‌లో పని చేస్తున్నారు. నాలుగు రోజుల్లో వచ్చి విధు ల్లో చేరనున్నట్లు రజనీకుమార్ తెలిపారు. అలాగే పాలకొల్లు రూరల్ సీఐగా గుత్తుల శ్రీనివాస్ నియమితులయ్యారు. శ్రీనివాస్ ప్రస్తుతం భీమవరం టూటౌన్ సీఐగా పని చేస్తున్నారు.

శాకంబరీ మాతగా గంటలమ్మ

నరసాపురం: పట్టణంలోని రైతుబజార్ రోడ్డులో వేంచేసియున్న శ్రీ గంటలమ్మ అమ్మవారు శాకాంబరీ మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢ మాసం పురస్కరించుకుని శుక్రవారం అమ్మవారిని కూరగాయలతో అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నేడు మావూరమ్మకు సారె సమర్పణ

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని బంగారువారి చెరువుగట్టులో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మావూరమ్మకు శనివారం సాయంత్రం 4 గంటలకు ఆషాఢ మాస సారె సమర్పిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు శంకరావు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

గురువులకు శిష్యులే ఆస్తి



లయన్స్ కమ్యూనిటీ హాలులో విష్ణుమూర్తి, వరలక్ష్మి దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

పాలకొల్లు అర్బన్: గురువులకు వారి వద్ద విద్యనభ్యసించిన శిష్యులే వెలకట్టలేని ఆస్తి అని పలువురు వక్తలు అన్నారు. పట్టణంలోని ఏఎస్ఎన్ఎం మునిసిపల్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడిగా పని చేసి పదవీ విరమణ చేసిన ర్యాలి విష్ణుమూర్తి, వరలక్ష్మి దంపతులను లయన్స్ కమ్యూనిటీ హాలులో శుక్రవారం రాత్రి ఘనంగా సత్కరించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వంగా నరసింహారావు అధ్యక్షతన నిర్వహించిన సన్మాన సభలో మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లభు నారాయణమూర్తి, ఏపీటీఎఫ్ ఉమ్మడి రాష్ట్ర మాజీ కార్యదర్శి ఐ.రాజగోపాల్, ఇంటర్మీడియట్ బోర్డు మాజీ డైరెక్టర్ డాక్టర్ ఐఎస్ఎన్ మూర్తి, ఎంఈవోలు గుమ్మళ్ల వీరాస్వామి, ఆర్ఎస్ఎన్వీ గంగాధరశర్మ, కె.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపుల పరిశీలన

పెనుగొండ: ఆచంట మండలంలో వరద ముంపు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులను జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ సీహెచ్ ధనలక్ష్మీ ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం వద్దపరు, భీమలాపురం క్యాంపులను పరిశీలించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, నీటి కాలుష్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ వేణుబాబు, తదితరులు పాల్గొన్నారు.

వసుధ సేవలు అభినందనీయం

పాలకొల్లు అర్బన్: విద్య, వైద్య, సామాజిక రంగాల్లో వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు అందిస్తున్న సేవలు అభినందనీయమని క్షత్రియ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడు చేకూరి సూరిబాబురాజు అన్నారు. రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న మండెల వెంకటలక్ష్మికి వైద్య ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజు అందించిన రూ.10 వేల చెక్కును సూరిబాబురాజు చేతుల మీదుగా అందించి మాట్లాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు, వేగేశ్న బదరీనారాయణరాజు పాల్గొన్నారు.

శాకంబరీ అలంకరణలో ఉమారామలింగేశ్వరుడు

యలమంచిలి: ఆరుద్ర నక్షత్ర ఆషాఢ మాస మాస శివరాత్రి మహా పర్వదినం సందర్భంగా శుక్రవారం మేడపాడు గ్రామంలోని శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవేరులకు శాకంబరీ అలంకరణ చేసి, రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు బాదంపూడి సత్యనారాయణమూర్తి, చిరంజీవి శర్మ బ్రహ్మత్వంలో అభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దేవేరులను దర్శించుకున్నారు.

ముంపులోనే వరి చేలు

- వరద ముంపులోనే కనకాయలంక కాజ్‌వే
- కుళ్లిపోయిన వరి నారు, నాట్లు
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- తక్షణం స్పందించాలంటున్న రైతులు



యలమంచిలి మండలం కనకాయలంక వద్ద కాజ్‌వే పై నుంచి ప్రవహిస్తున్న వరద నీరు

యలమంచిలి: గోదావరిలో వరద తగ్గినా నీటి ఉధృతి తగ్గకపోవడంతో కనకాయలంక కాజ్ వే ఇంకా వరద ముంపులోనే ఉంది. వరుసగా 12వ రోజు కూడా కనకాయలంక ప్రజలు పడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు. మిగిలిన లంక గ్రామాలన్నీ వరద ముంపు నుంచి బయట పడ్డాయి. అయితే 12 రోజులుగా వరద నిలిచిపోవడం వలన గ్రామాలలో జ్వరాలు, అంటువ్యాధులు ప్రబలుతున్నాయి. రెండు వారాలుగా పనులు లేకపోవడంతో కూలీల కుటుంబాలు, పేదలు, వృద్ధులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఆర్థిక సహాయం అందించాలని వరద ప్రభావిత గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు.

నీరు లాగక రైతుల ఇబ్బందులు

మొగల్తూరు: ఇటీవల కురిసిన వర్షాలకు మునిగిన చేలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. ఇంజన్లు వేసి నీటిని బయటకు తోడుతున్నా మరోసారి కురిసిన వర్షానికి చేలల్లో నీరు నిలిచిపోతుంది. జూలై 8 నుంచి 23 వరకు పలు దఫాలుగా సుమారు 112.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో మొగల్తూరులోని పాలకమ్మచెరువు, నక్కావారిపాలెం, ఇంజేటివారిపాలెం, కేపీపాలెం, పేరుపాలెం, రామన్నపాలెంలోని అడవిపర్ర, సుబ్బారాయుడు గుడి ప్రాంతాలలోని చేలు ముంపునకు గురయ్యాయి. వర్షాలతో పాటు కాలువలు వదిలినా కాలువలో నిలిచిపోయిన గుర్రపు డెక్క, చెత చెదారాలు కారణంగా పూర్తి స్థాయిలో నీరం దలేదు. దీంతో సార్వా సాగు పనులు జూలై ముగుస్తున్నా వ్యవసాయ పనులు పూర్తి కాలేదు. ముందుగా వేసిన నాట్లు, వెనకాల వేసిన ఆకుమడులు పూర్తిగా నీట మునిగాయి. మొగల్తూరు మండలంలో 1628 ఎకరాల్లో సార్వాసాగు చేపడతారని అధికారులు అంచానా వేయగా, 93 ఎకరాలలో నాట్లు వేయగా 40 ఎకరాలు ఇంకా ముంపులోనే ఉన్నాయని, అలాగే 31 ఎకరాల్లో ఆకుమడులు వేయగా 25 ఎకరాల నారుమడులు మునిగాయని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. గురువారం రాత్రి 10.4 మిల్లీ మీటర్ల వర్షం కురవడంతో చేలల్లో నీరు నిలిచిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. సార్వా సాగు ఆలస్యం కావడంతో వెదజల్లే పద్ధతి పాటించాలని ఏవో అబ్దుల్ రహీమ్ సూచిస్తున్నారు. ఇప్పటికే మొగల్తూరు పంచాయతీలోని ఇంజేటివారి పాలెంలో 10 ఎకరాల్లో వెదజల్లే పద్ధతి పాటించారని ఆయన తెలిపారు. అలాగే ముంపు చేలల్లో నీరు లాగిన అనంతరం 15 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్‌లను వినియోగించాలని సూచించారు. అలాగే ఆకుమడుల్లో నీటిని బయటకు తోడిన అనంతరం 2 గ్రాముల కార్బోడిజమ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు.



జుత్తిగ వద్ద ముంపునకు గురై కుళ్లిపోతున్న నారుమడులు



జుత్తిగలో ఇంకా ముంపు నుంచి తేరుకోని మొండి కాలువ పంట పొలాలు

ముంపులోనే గోస్తనీ రైతులు

పెనుమంట్ర: గోస్తనీ మురుగు కాలువలో నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టలేదు. నీటి ప్రవాహం కిందకు వెళ్లక నిలకడగా ఉండిపోవడంతో వేల్పూరు నుంచి మాముడూరు వరకు గోస్తనీ పరీవాహక ప్రాంతంలో ఎస్ ఇల్లిందలపర్రు, మల్లిపూడి, సత్తారామేశ్వరం, జుత్తిగ, వెలగలవారిపాలెం, పెనుమంట్ర, గరువు, మాముడూరులకు చెందిన వందలాది ఎకరాలు పంట భూములు ఇంకా నీటిలోనే మునిగి ఉన్నాయి. దీంతో రైతులు వేసిన నారు, నాట్లు కుళ్లిపోయి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. గోస్తనీ ముంపు కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోవడమే కాకుండా తిరిగి నారుమడులు వేసి, నాట్లు వేసే పరిస్థితి కానరావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు రైతులను ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం ఇటీవల రాత్రి సమయంలో ముగ్గురు మంత్రులు వచ్చి సోమరాజు ఇల్లిందలపర్రు వద్ద సమావేశం ఏర్పాటు చేసి చీకట్లో వెళ్లిపోయారే తప్ప రైతుల గురించి పట్టించుకునే నాథుడు కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గోస్తనీలో కిక్కిస తొలగింపునకు సన్నాహాలు

గోస్తనీ మురుగు కాలువలో 18 కిలోమీటర్ల మేర వేల్పూరు నుంచి మాముడూరు వరకు గోస్తనీ కాలువలో పేరుకుపోయిన కిక్కిసను తొలగించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం పెనుమంట్రకు పంటిని తీసుకువచ్చి దానిపై నుంచి కిక్కిసను తొలగించేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నారు. తూడు, కిక్కిస తొలగించేందుకు గత నెలలో ప్రభుత్వం రూ.20 లక్షల నిధులు మంజూరు చేసింది. దీంతో మొక్కుబడిగా తూడు, కిక్కిసపై డ్రోన్ సహా యంతో కెమికల్స్ పిచికారీ చేసిన అధికారులు కిక్కిస తొలగింపుపై శ్రద్ధ తీసుకోకపోవడంతో ఈ వరదల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోదావరి వరద నీటిని గోస్తనీ డ్రెయిన్‌లోకి వదిలి వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో రైతుల విజ్ఞప్తి మేరకు శనివారం నుంచి గోస్తనీలో కిక్కిస తొలగించేందుకు పెనుమంట్ర నుంచి అన్ని ఏర్పాట్లు చేసినట్లు డ్రెయిన్స్ ఏఈ ఏవీ సత్యనారాయణ శుక్రవారం తెలిపారు.



గోస్తనీలో కిక్కిసను తొలగించేందుకు ఏర్పాట్లు చేసిన దృశ్యం

తగ్గిన గోదావరి ఉధృతి



వశిష్ట గోదావరిలో నిలకడగా సాగుతున్న నీటి ప్రవాహం

నరసాపురంలో నిలకడగా గోదావరి

నరసాపురం: గోదావరి ప్రవాహం స్థిరంగా కొనసాగుతుంది. గురువారంతో పోలిస్తే శుక్రవారం కొంత మేర నీటి మట్టంతో పాటు ఉధృతి తగ్గింది. అయితే వలందర్‌రేవు, లిలితాంభఘాట్, పడవలరేవు వద్ద పరిస్థితి ఇంకా అదుపులోకి రాలేదు. దీంతో రేవులు నీట మునిగే ఉన్నాయి. బాబూఘాట్ వద్ద కూడా నీటమట్టం తగ్గ లేదు. ఎగువప్రాంతం నుంచి భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు అంతే వేగంతో సముద్రంలోకి వెళుతుంది.మాధవాయిపాలెం ఫెర్రీ వద్ద పంటు రాకపోకలు ఇంకా పునరుద్ధరించలేదు. పంటు రాకపోకలు ఆగిపోయి 15 రోజులయ్యింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో రెండు మూడు రోజులపాటు ఇదే పరిస్థితి కొనసాగుతుందని అధికారులు భావిస్తున్నారు.



పడవలరేవులో పంట్లుకు లంగరు వేసిన దృశ్యం

ఘనంగా చంద్ర రే జయంతి



సమావేశంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర పితామహుడు ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి మాట్లాడుతూ శాస్త్రీయ ఆవిష్కరణలో భారతదేశాన్ని అగ్రగామిగా చేయాలనే ఉద్దేశ్యంతో చంద్ర రే భారతదేశపు మొట్టమొదటి ఔషధ సంస్థ బెంగాల్ కెమికల్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్‌ను స్థాపించారన్నారు. రసాయన శాస్త్ర విభాగం అధ్యాపకుడు వంశీ ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే జయంతిని జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవంగా జరుపుకోవాలని దేశవ్యాప్త రసాయన శాస్త్రవేత్తల సంఘం నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.కృష్ణ, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ కె.భద్రాచలం, రసాయనశాస్త్ర అధ్యాపకుడు జగపతిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పశువుల దాణా పంపిణీ



దాణా పంపిణీ చేస్తున్న పశు సంవర్ధక శాఖ అధికారులు

పెనుగొండ: వరద ముంపు ప్రాంతాల్లో పశుగ్రాస కొరత నివారణకు ప్రభుత్వం పశువుల దాణా పంపిణీ ప్రారంభించింది. శుక్రవారం భీమలాపురంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆదేశాల మేరకు సర్పంచ్ గుబ్బల మాధవరావు దాణా పంపిణీ ప్రారంభించారు. 280 మంది రైతులకు ఏడు టన్నుల పశువుల దాణా అందించినట్లు సర్పంచ్ తెలిపారు. పంపిణీలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

యలమంచిలి: వరదల వలన లంక గ్రామాల్లోని పచ్చగడ్డి మైదానాలన్నీ ముంపునకు గురయ్యి బురద మయం కావడంతో పశుగ్రాసం కొరత లేకుండా పశు సంవర్ధక శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పశువుకు 25 కిలోలు, గొర్రె, మేక వంటి జంతువులకు 5 కిలోలు చొప్పున పశువుల దాణా అందజేస్తున్నారు. ఈ విధంగా శుక్రవారం బాడవలో ఆరు టన్నుల పశువుల దాణా రైతులకు పంపిణీ చేసినట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి వివరించారు.

తల్లి పాలే బిడ్డకు ఆరోగ్యం

వాడవాడలా తల్లి పాల వారోత్సవాలు

మొగల్తూరు: తల్లి పాలతో బిడ్డకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఏఎన్ఎం ఎస్‌జే సత్యవతి తెలిపారు. రామన్నపాలెం సచివాలయ పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం ఏఎన్ఎం మాట్లాడుతూ తల్లి పాలతో రోగ నిరోధక వ్యవస్థ మెరుగువుతుందని, మెరుగైన పోషకాహారం అందుతుందన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది డి.జ్ఞానరత్నం, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో

యలమంచిలి: బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వలన బిడ్డ ఆరోగ్యానికి అవి ఎంత ముఖ్యమో తల్లికి కూడా అంతే ముఖ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహ్మద్ హసీనా చెప్పారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం అడవిపాలెం, బాడవ గ్రామాలలో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డలకు పాలు ఇవ్వడం వలన తల్లులకు రొమ్ము క్యాన్సర్ రాదన్నారు. కనుక తల్లులందరూ తమ బిడ్డలకు పాలివ్వాలని ఆమె కోరారు. కార్యక్రమంలో అడవిపాలెం ఎంపీయూపీ స్కూల్ హెచ్ఎం స్వర్ణలత, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ముర్రుపాలు విశిష్టమైనవి

పెనుగొండ: నవజాత శిశువుకు ముర్రుపాలు ఎంతో విశిష్టమైనవని, వ్యాధినిరోధక శక్తిని పెంపొందింప చేస్తాయని వైద్యాధికారి డాక్టర్ పావని అన్నారు. శుక్రవారం ఆచంట పంచాయతీ పరిధిలోని కానుపోతుగుంట, కొడమంచిలిలోనూ నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారి కృష్ణకుమారి,సూపర్‌వైజర్లు శ్యామలాంబ, హెల్త్ సూపర్‌వైజర్ ప్రసాద్, వైద్య సిబ్బంది, డి పుష్పరాజ్యం, రమణ, వల్లి, దివ్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

శిశువుకు గంటలోపే తల్లి పాలు పట్టించాలి

పాలకొల్లు అర్బన్: పుట్టిన శిశువుకు గంట లోపే తల్లిపాలు పట్టించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సుజాతరాణి చెప్పారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన అవగాహన సదస్సులో సుజాతరాణి పాల్గొని మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అద్దాల ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ తల్లిపాలలో కొలాస్ట్రం అనే పదార్థం ఉండడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, గాజులు, పువ్వులు, పండ్లు, చీర, జాకెట్ అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.నవ్యజీవన్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పీహెచ్ఎన్ పి.ఎలిజబెత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పులఖండం సత్యవేణి, ఎస్ఎన్ మల్లేశ్వరి, ఎన్.మంగ, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చందపర్రులో తల్లిపాల వారోత్సవాలు

మండలంలోని చందపర్రులో ఐసీడీఎస్ పాలకొల్లు ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొయ్యే అచ్చియ్య పాల్గొని మాట్లాడుతూ ప్రతీ శిశువుకి తల్లి పాలు ఎంతో విశిష్టమైనవన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్ఎన్ మల్లేశ్వరి, కార్యదర్శి కె హర్ష, పాఠశాల హెచ్ఎం డి.శ్రీలక్ష్మి, ఏఎన్ఎం డి.మేరి, అంగన్‌వాడీ కార్యకర్తలు కొయ్యే రూతు, కరుకోతుల సుజాత, తదితరులు పాల్గొన్నారు.



మొగల్తూరు: రామన్నపాలెంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లి పాల గురించి వివరిస్తున్న ఆసుపత్రి సిబ్బంది



యలమంచిలి: బాడవలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవ ర్యాలీలో పాల్గొన్న మహిళలు



పెనుగొండ: కొడమంచిలిలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారి పావని



పాలకొల్లు: గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సుజాతరాణి

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

పాలకొల్లు సెంట్రల్: మూడు దశాబ్దాల మాదిగ ఉప కులాల వర్గీకరణ పోరాటం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సనమండ ఎబినేజర్ అన్నారు. శుక్రవారం స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబినేజర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ పోరాట పటిమ ఫలితం నేటికి నెరవేరిందన్నారు. అనంతరం సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చినబాబు, నియోజకవర్గ అధ్యక్షుడు పాటూరి సువర్ణరాజు, పట్టణ అధ్యక్షుడు పసల బోసు, జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ రత్నరాజు, పసుపులేటి రాజేష్ ఖన్నా, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని చిత్ర పటానికి పాలాభిషేకం

యలమంచిలి: దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు ఆమోదం తెలుపుతూ తీర్పు ఇవ్వడం ఆనంద దాయకమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పసుపులేటి చిన్నబాబు అన్నారు. తీర్పును స్వాగతిస్తూ అందుకు కృషి చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పటానికి శుక్రవారం పెనుమర్రులో ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ రత్నంరాజు, బీజేపీ నాయకులు వీరాజీ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



సంబరాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM

OA.No.424 of 2024

Summons under sub-section (4) of Section 19 of Act, read with sub-rule (2A) of rule 5 of The Debts Recovery Tribunal (Procedure) Rules, 1993.

Union Bank of India,
JN Road Branch, Rajahmundry, East Godavari District
Vs
Mr.Gollamandala Raju

To,
Defendant-1: Mr.Gollamandala Raju, S/o Abbulu, D.No.85-5-37, Chakravarthy Grand, JN Road, Rajahmundry, East Godavari District-533103.
Defendant-2: Mr.Ambali Jeeva Ratnam, S/o Chintara, D.No.5.71, Kadimipuntha, Gumparu, Yelamanchili Mandal, West Godavari District-534260.

PAPER PUBLICATION

WHEREAS, OA No.424/2024 was listed before the Hon'ble Presiding Officer / Registrar on 07.06.2024

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons / notice on the said Application under section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.31,68,169.84/- (Application along with copies of documents etc annexed).

In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under :-

i) To show-cause within thirty days of service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial no. 3A of the original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial no 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of this business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial no 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Registrar on 07.08.2024 at 10.30 A.M failing the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of the Tribunal on this date: 03rd July, 2024.

Signature of the Officer Authorized to issue Paper Publication